ప్రజాశక్తి
గురువారం 9 మే 2024 పేజీలు 8

విజయనగరం

పార్వతీపురం మన్యం

బిజెపి గెలిస్తే..
మన్యం మరో మణిపూరే

- గనులు, అటవీ సంపద లూటీకి వ్యూహం
- ఇప్పటికే గిరిజన చట్టాలు ఉల్లంఘన
- బృందా కరత్ పర్యటనతో బలపడుతున్న ఇండియా వేదిక

సిపిఎం అభ్యర్థులకు మద్దతుగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న బృందాకరత్, నాయకులు (ఫైల్)

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

అరకు పార్లమెంట్ స్థానంలో బిజెపి - టిడిపి కూటమి బలపర్చిన బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత గెలిస్తే అటు రంపచోడ వరం నుంచి ఇటు పార్వతీపురం మన్యం జిల్లా వరకు మరో మణిపూర్‌గా మారబోతుంది. ఇదేదో బిజెపి వ్యతిరేకులు మాత్రమే చెప్తున్నమాట కాదు. సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్ మన్యం, అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా ఎన్నికల ప్రచారం తరువాత టిడిపి, వైసిపి కార్యకర్తలతోపాటు సాధారణ ప్రజానీకంలో జరుగుతున్న చర్చ. బృందా ప్రసంగంలో చాలా అంశాలు గిరిజనులు, గిరిజనేతరుల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. ఈరెండు జిల్లాల్లో ఇంతకుముందు జరిగిన పరిణామాలు, తాజాగా అరకు పార్లమెంట్‌పై బిజెపి చూపుతున్న ఆత్రం, మణిపూర్ రాష్ట్రంలో అక్కడి బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ సృష్టించిన హింకాసాకాండకు మధ్య ఉన్న రాజకీయ సంబంధాలను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకోగలుగుతున్నారు. మణిపూర్ కొండల్లోని విలువైన గనులను కార్పొరేట్ గుత్తపెట్టుబడిదారులకు కట్టబెట్టాలని భావించిన బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ రెండు గిరిజన తెగల మధ్య మత చిచ్చురేపడం, ఈ విధ్వంసకర ఉన్మాద చర్యలు అమాయక గిరిజనుల మధ్య హింసాఘటనలు, హత్యలు, అత్యాచారాలు వరకు తీసుకెళ్లడం తెలిసిందే. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతోపాటు బిజెపి దొంగనాటకాన్ని ఖండించాయి. అయినా, సిగ్గురాని బిజెపి తిరిగి మన రాష్ట్రంలోని విశాఖ గిరిజన ప్రాంతంలో నిక్షిప్తమై ఉన్న బాక్సైట్, లేటరైట్, మాంగనీస్ వంటి విలువైన గనులను కాజేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే గిరిజన ప్రాంతంలో కనీసం పార్టీ ఉనికి లేకపోయినప్పటికీ టిడిపి వద్ద పట్టుబట్టి అరకు లోక్‌సభ స్థానాన్ని దక్కించుకుంది. ఈ విషయాలను తన ప్రసంగం ద్వారా తెలియజేసిన బృందాకరత్ 'మీ ఇంటికొచ్చి దొంగతనం చేసిన వారిని, తిరిగి మళ్లీ రానిస్తారా?' అంటూ అడిగిన ప్రశ్నకు గిరిజనులు స్పందిస్తూ 'లేదు లేదు' అంటూ సమాధానం చెప్పారు. 'మరి బిజెపినో' అనేసరికి 'రానిచ్చేదే లేదు' అంటూ సమాధానం చెప్పారు. మరి అటువంటి బిజెపితో టిడిపి జత కట్టడం సమంజసమా? అని ప్రశ్నలు సంధిస్తూ ఆ రెండు పార్టీల కలయిక వెనుక మోసం ఉందంటూ బృందా చేసిన ప్రసంగానికి మంచి స్పందన వచ్చింది. 'ఈ విధంగా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం మత కలహాలు సృష్టించిన, గిరిజనులు, దళితులు, మైనార్టీలు, రైతుల హక్కులు కాలరాసిన బిజెపి ప్రభుత్వానికి గడిచిన పదేళ్లలో ఇటు టిడిపి, అటు వైసిపి ఎంతో సహకరించాయి. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా ఈరెండు పార్టీలకు చెందిన ఎంపీలూ పార్లమెంటులో నోరు మెదపలేదు' అంటూ ఆమె జనానికి విరివరించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి టైర్ పంచర్ అయ్యిందని, దానికి టిడిపి ఒకపంపు కొట్టే టైరులా ఉపయోగపడుతుంటే, వైసిపి కారువెనుక భాగంలోవున్న మరో స్టెఫినీలా పనిచేస్తోందని బృందా చెప్పినప్పుడు జనాల (మిగతా..3లో)

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్

ప్రశాంత ఎన్నికలకు
పక్కా ఏర్పాట్లు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కాగా ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల సమన్వయ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో బుధవారం జరిగింది. మే 13న జరిగే పోలింగ్‌కు సామగ్రి పంపిణీ, రవాణా, రూట్లు తదితర అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి లోపాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పోలింగ్ పూర్తి చేసుకొని తిరిగి వచ్చి సామగ్రి అప్పగించే సమయంలో నిర్దేశిత ఫారాలు, సామగ్రిని ఖచ్చితంగా తనిఖీ చేసి తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూంల్లో ఇవిఎంను భద్రపర్చడంలో జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. బందోబస్తు, సిబ్బందిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవడం వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ ఉండాలని ఆయన చెప్పారు. ప్రశాంత ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్ద, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రిసెప్షను, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లు పరిశీలన

ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను కలెక్టరు, జిల్లా ఎన్నికల అదికారి నిశాంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి అరకు పార్లమెంటు నియోజకవర్గంతో పాటు పార్వతీపురం, సాలూరు, పాలకొండ, కురుపాం నియోజకవర్గాల రిసీవింగు రిసెప్షను సెంటర్ల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని (మిగతా..3లో)

ఎన్నికల నిర్వహణకు
పటిష్ట చర్యలు

- 3 వేల మందితో బందోబస్తు
- పోలింగ్ రోజున 144 సెక్షన్
- పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల దూరంగా ఉండాలి : ఎస్‌పి దీపిక

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్‌పి ఎం.దీపిక తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించి దిశానిర్ధేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహిం చేందుకు గ్రామాలను పలుమార్లు సందర్శించి, సమావేశాలు (మిగతా..3లో)

చీపురుపల్లి రాజకీయం..
రసకందాయం

తాజా, మాజీ మంత్రుల మధ్య ఉత్కంఠ పోరు

ప్రజాశక్తి- చీపురుపల్లి

వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, టిడిపి నుంచి మాజీ మంత్రి కళా వెంకటరావు పోటీలో నిలిచారు. బొత్స సత్యనారాయణ వైసిపిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కళా వెంకటరావు కూడా టిడిపిలో పలు మంత్రి పదవులు అలంకరించారు. వీరిద్దరూ రాజకీయాల్లో ఆరితేరిన వారు. ఎత్తుకు పైఎత్తులు వేసి ఎదుటివారిని మట్టి కరిపించే సత్తా ఉన్న నాయకులే కావడంతో అన్ని రాజకీయ పార్టీలతో పాటు జిల్లా ప్రజలంతా ఈ నియోజకవర్గంవైపు చూస్తున్నారు. నియోజకవర్గంలో రోజురోజుకూ సమీకరణాలు మారుతున్నాయి. ఇరు పార్టీల నుంచి జంపింగ్‌లు ఉండడంతో అంతా అయోమయం నెలకొంది. మంత్రి బొత్స సత్యన్నారాయణ అభివృద్ధి, సంక్షేమం గెలుపు దిశగా ప్రచారం చేస్తుంటే అటు కళావెంకటరావు వలసలతో పాటు తన రాజకీయ అనుభవాన్ని రంగరించి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బొత్స సత్యన్నారాయణ మొట్టమొదటిసారిగా చీపురుపల్లి నియోజవకవర్గం నుండి 2004, 2009లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. అప్పటి నుండి చీపురుపల్లి నియోజకవర్గంలో తనకంటూ బలమైన కేడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. 2014లో ఓడి పోయినప్పటికీ తిరిగి 2019లో వైసిపి నుంచి పోటీ చేసి 26 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ మూడు దఫాలు కూడా చీపురుపల్లి నియోజకవర్గానికి తాను చేసిన అబివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. అంతే గాకుండా నియోజకవర్గంలో ఉన్న అన్ని పంచాయతీల్లో పలు కార్యక్రమాల (మిగతా..3లో)

చీపురుపల్లి అసెంబ్లీ నియోకవర్గం ఎన్నిక రసకందాయకంగా మారింది. అటు వైసిపి, ఇటు టిడిపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. రెండు పార్టీల నుంచి రాజకీయ ఉద్దండులు రంగంలోకి దిగారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఇక్కడ జిల్లాలోనే అత్యల్పంగా ఏడుగురు మాత్రమే పోటీలో నిలవగా,కాంగ్రెస్, బిఎస్‌పి, స్వతంత్ర అభ్యర్థులు నామమాత్రంగానే పోటీ ఇస్తున్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్మికులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి- బొబ్బిలి

ఎన్‌సిఎస్ చక్కెర పరిశ్రమ కార్మికులకు న్యాయం చేయాలని శ్రీరామ షుగర్‌మిల్స్ లేబర్ యూనియన్ కార్యదర్శి ఎస్.కొండలరావు కోరారు. కార్మికులు బకాయిలు ఇవ్వాలని కోరుతూ ఎన్‌సిఎల్‌టి ఆడిటర్ అలక్ షాహూకు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు చెల్లించాల్సిన పిఎఫ్, గ్రాడ్యుటీ బకాయిలు ఇవ్వవకపోవడంతో కార్మికులు, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పిఎఫ్ బకాయి చెల్లించక పోవడంతో పెన్షన్లు రావడం లేదన్నారు. తహశీల్దార్ జాయింట్ బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.2.50కోట్లు కార్మికులకు చెల్లిస్తామని ప్రకటించిన ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కార్మికుల బకాయిలు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

మజ్జిగ, పులిహోరా పంపిణీ

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని చింతలవలసలో సవరవిల్లి రాము తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య మాజీ సర్పంచ్ సవరవిల్లి సత్యవతి మజ్జిగ, పులిహోర బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త రాము ఎంపిటిసిగా పని చేశారని, గత కరోనాలో చనిపోయారని గ్రామానికి సేవ చేసిన భర్త కోసం ఆయన వర్ధంతి రోజున ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వాహనదారులకు, పాదచారులకు, దాహం, ఆకలి తీర్చుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలోని చినరావుపల్లి, కంటకాపల్లి, కొత్తూరు, సాంబయ్యపాలెం, చిన్నిపాలెం, మన్నిపాలెం, రెల్లి, ముమ్మనవానిపాలెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గేదెల తిరుపతి విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సన్యాసిపాత్రుడు, సిపిఐ నాయకులు దేగల అప్పలరాజు పాల్గొన్నారు.

భూముల కబ్జాకే ల్యాండ్ టైట్లింగ్ చట్టం

ప్రజాశక్తి-బాడంగి

ప్రజల భూములు కబ్జా చేసేందుకే సిఎం జగన్ ల్యాండ్ టైట్లింగ్ యాక్టును తీసుకొచ్చారని టిడిపి బొబ్బిలి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ఆరోపించారు. బాడంగి మండలం లోని ముగడ, గజరాయనివలస, గొల్లది, తదితర గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించిన ఎమ్మెల్యేకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. తాను ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటానని చెప్పారు. ముగడ గ్రామంలో ఇటీవల పర్యటించిన వైసిపి నాయకులు సరైన అవగాహనతో, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాలవలస గౌరు, బిసి సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ కొల్లి అప్పల నాయుడు, ఎంపిటిసి ఎస్.భాస్కరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాసీల మద్దతు కోరిన రామ్‌నాయన

బొబ్బిలి : టిడిపి అభ్యర్థి బేబినాయనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పట్టణ కళాసీలను రామ్‌నాయన కోరారు. పట్టణ కళాసీ సంఘం నాయకులను బుధవారం కలిసి, తన సోదరుడికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు.

టిడిపిలో చేరికలు

మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ గునాన విజయలక్ష్మి వైసిపిని వీడి, బుధవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన సమక్షంలో టిడిపిలో చేరారు. 27వ వార్డుకు చెందిన వాలంటీర్లు కె.హరికృష్ణ, వై.అలేఖ్య.. మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

బాడంగి.. మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు

బేబినాయనను గెలిపించాలని జనసేన ర్యాలీ

ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన, ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడును గెలిపించాలని కోరుతూ బుధ వారం పట్టణంలో జనసేన ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జనసేన కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనకు బుద్ధి చెప్పేందుకు టిడిపి, జనసేన, బిజెపి కూటమిని గెలిపించాలన్నారు. కూటమితోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరాయి, జగ్గయ్యపేటలో టిడిపి ప్రచారం

వేపాడ: మండలంలోని సింగరాయి, జగ్గయ్యపేటలో నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షులు గుమ్మడి భారతి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి, ఎంపి అభ్యర్థి శ్రీభరత్‌లను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మి, ఎంపిటిసి గొంప తులసీ, కోళ్ల లలిత కుమారి చెల్లి ఉషశ్రీ, గేదెల అరుణ, రాధిక నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 300 కుటుంబాలు చేరిక

శృంగవరపుకోట: టిడిపి గెలుపు ఖాయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి అన్నారు. పట్టణంలోని 17వ వార్డు మెంబర్ కోసూరి భారతి ఆధ్వర్యంలో బుధవారం సుమారు 300 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలో చేరాయి. వారికి సుధారాణి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ సూపర్ సిక్స్‌కి పథకాలు నచ్చి చాలా మంది టిడిపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరావు, ఎస్‌కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ సంతోషికుమారి, ఎంపిటిసి వాకాడ సింహాచలం, మోపాడ గౌరినాయుడు, మజ్జి దేవి, మామిడి కృష్ణవేణి, బొడ్డేటి సూరి అప్పారావు, దుల్ల రమణ, మంగరాజు, సిమ్మా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి

ప్రజాశక్తి-నెల్లిమర్ల

సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇచ్చి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగ మాధవి తెలిపారు. బుధవారం మండలంలో టెక్కలి, చంద్రంపేట, చినబూరాడపేట, పెదబూరాడపేట, పారశాం, కొండవెలగాడ గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అతి తక్కువ కాలంలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తానని హామీనిచ్చారు. వ్యవసాయ ఉత్పత్తులను పరిశ్రమలకు అనుసంధానించడం ద్వారా రైతులకు అదనపు లాభాలను తీసుకు వచ్చే మార్గాలు కల్పిస్తానని తెలిపారు. ప్రచారంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగమాధవి

ఎండలపై అప్రమత్తం

కొత్తవలస: ఉపాధి హామీ కూలీలు ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని వియ్యంపేట పిహెచ్‌సి వైద్యాధికారి సింహాద్రినాయుడు సూచించారు. బుధవారం మండలంలోని తుమ్మికాపల్లి, ముసిరాం, వీరభద్రపురం, జోగయ్యపాలెం, సింహాద్రిపురం, సీతంపేట గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఒ నరసింహారావు, హెచ్‌ఎస్ ఈశ్వరరావు, హెచ్‌వి పద్మావతి, హెల్త్ అసిస్టెంట్లు సత్యారావు, ఈశ్వరరావు లపాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టో ఆచరణ అసాధ్యం

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థులు

ప్రజాశక్తి- మెంటాడ

టిడిపి, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టో ఆచరణ అసాధ్యమని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర స్పష్టంచేశారు. బుధవారం మండలంలో పిట్టాడ, మెంటాడ, చింతలవలస, కైలాం, చల్లపేట, ఇద్దనవలస, కొంపంగి, మీసాలపేట, పోరాం గ్రామాల్లో రాజన్నదొర ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల బాగోగులకు ఎటువంటి లోటూ లేకుండా చూసుకున్నారని స్పష్టంచేశారు. నవరత్నాలతో పాటు అదనంగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని చెప్పారు. చంద్రబాబు, పవన్ మోసపూరిత ప్రకటనలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టంచేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి వైసిపిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి సారిక ఈశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ కనిమెరక త్రినాథరావు, వైసిపి మండల అధ్యక్షులు రాయిపిల్లి రామారావు, పిట్టాడ, మెంటాడ సర్పంచులు కాపారపు పైడిపునాయుడు, రేగిడి రాంబాబు, ఎంపిటిసి పతివాడ కుమారి, దంతులూరి రంగరాజు, సిరిశెట్టి నారాయణరావు, పి.సన్యాసిరావు, జి.అప్పలనాయుడు, పాల్గొన్నారు.

మెంటాడ: ప్రచారంలో పాల్గొన్న రాజన్నదొర

ప్రజా సంక్షేమం.. వైసిపికే సాధ్యం: శంబంగి

బొబ్బిలి: వైసిపి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లిలో 14, 27 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా అర్హత ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దీనికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు.

వైసిపికి ఎంఆర్‌పిఎస్ మద్దతు

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ ప్రకటించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు పేదల విజయమని అన్నారు. అబద్ధాలతో కూటమి గెలుపొందేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మందకృష్ణ మాదిగ ఎన్‌డిఎకు అమ్ముడు పోయారని విమర్శించారు. వర్గీకరణను పక్కన పెట్టిన బిజెపికి మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని నాశనం చేసే చంద్రబాబుకు మద్దతు ఇవ్వడానికి సిగ్గు లేదా? అని మందకృష్ణను ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. సమావేశంలో సుధాకర్ మాదిగ, వైసిపి నాయకులు శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, పాల్గొన్నారు.

వైసిపిని మరోసారి ఆదరించండి: ఎమ్మెల్యే బడ్డుకొండ

నెల్లిమర్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని మరోసారి ఆదరించి గెలిపించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు కోరారు. బుధవారం మండలంలోని సారిపల్లి, మొయిద గ్రామాల్లో ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ మరోసారి ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి బడ్డుకొండ అప్పలనాయుడును ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎమ్‌పిగా గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల అధ్యక్షుడు చనమల్ల వెంకటరమణ, జెడ్‌పిటిసి సభ్యులు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపిపిలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం నాయుడు, ఎంపిటిసి సంతోష్ బాబు, రేగాన శ్రీనివాసరావు, రాయి విభీషణరావు, నడిపేన ఆనంద్, సారిపల్లి గుర్నాథరావు, అట్టాడ కృష్ణ, దవల లక్ష్మణరావు పాల్గొన్నారు.

డెంకాడ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పారదర్శిక పాలన అందించడమే ధ్యేయం

డెంకాడ: పారదర్శిక పాలన అందించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని జొన్నాడ, ఆకులపేట, గొలగాం గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసిన వైసిపిని మరోసారి ఆశీర్వాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి ఎన్నింటి తమ్మునాయుడు, ఎమ్మెల్యే తనయుడు బడ్డుకొండ మణిదీప్‌నాయుడు, నాయకులు పతివాడ కృష్ణవేణి, జొన్నాడ సర్పంచ్ కోరాడ రమణి, కోటి నాయుడు, ఆకుల పేట సర్పంచ్ సువ్వాడ రమేష్, ఎంపిటిసి దేవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు సవరపల్లిలో ప్రచారం

భోగాపురం: మండలంలోని సవరవల్లి పంచాయతీలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్‌పి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10 గంటలకు నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించి వివాదాలకు దూరంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1015 గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి, ఎన్నికల నిబంధనలు, పాటించాల్సిన విధి, విధానాలు గురించి అవగాహన కల్పించామన్నారు.

కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు, ఉన్నతాధికారులు ఇప్పటికే 149 గ్రామాలను సందర్శించి, ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా భరోసా కల్పించామన్నారు. పోలింగు అనంతరం సంబంధిత పోలింగు కేంద్రాల నుంచి ఇవిఎంలను, ఎన్నికల మెటీరియల్‌ను సురక్షితంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా జెఎన్‌టియు, లెండీ ఇంజినీరింగ్ శాశాల్లోని స్ట్రాంగ్ రూములకు చేర్చాలన్నారు. ఇవిఎంలను స్ట్రాంగు రూంలకు తరలించే క్రమంలో ఎటువంటి ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగు రోజున పార్టీ అభ్యర్థులు పాటించాల్సిన విధి, విధానాలు గురించి అవగాహన కల్పించామన్నారు.

పోలింగు కేంద్రాలకు 200మీటర్ల దూరంలో మాత్రమే పార్టీ కార్యకర్తలు ఉండేలా ఎటువంటి పార్టీ జెండాలు, గుర్తులు ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగు రోజున 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా ఇద్దరు కంటే ఎక్కువ వ్యక్తులు గుంపులుగా ఉండకుండా చూడాలన్నారు. పోలింగు కేంద్రాల వద్ద 100మీటర్ల పరిధిలో ఓటు వేసే వ్యక్తులు మినహా ఇంకెవ్వరూ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు, వివాదాలు చెలరేగకుండా గస్తీ, పెట్రోలింగు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, సిఐలు కెకెవి విజయనాథ్, ఇ.నర్సింహమూర్తి, ఎం.శ్రీనివాసరావు, రవికుమార్, ఎన్.వి.ప్రభాకర్, బి.వెంకటరావు, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూంలను, ఓట్ల లెక్కింపు గదులను, కంట్రోల్ రూం, మీడియా సెంటర్ ఏర్పాటు చేయాల్సిన వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఉద్యాన కళాశాల సమావేశమందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ శాఖలకు కేటాయించిన పనుల పురోగతిని సమీక్షించారు. రెవెన్యూ, పోలీసు, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖల అధికారులకు వారికి అప్పగించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జాయింటు కలెక్టర్, సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, సీతంపేట ఐటిడిఎ పిఒ, పాలకొండ ఆర్ఒ శుభం బన్సల్, డిఆర్ఒ జి.కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్‌వి సూర్యనారాయణ, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఆర్అండ్‌బి ఇంజినీరింగ్ అధికారి ఎస్.వేణుగోపాల రావు, డిఆర్‌డిఎ పిడి సత్యంనాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నాలుగో రోజు 1379 ఓట్లు నమోదు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు జిల్లాలోని ఈనెల 5 నుంచి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో నాలుగో రోజు బుధవారం ఏడు నియోజకవర్గాల్లో కలిపి 1379 ఓట్లు నమోదయ్యాయి. రాజాంలో 257, బొబ్బిలి 228, చీపురుపల్లి 96, గజపతినగరం 94, నెల్లిమర్ల 112, విజయనగరం 297, శృంగవరపుకోట నియోజకవర్గంలో 137 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. విజయనగరంలోని జెఎన్‌టియు కేంద్రంలో ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు 258 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 18,478 ఓట్లు పోలయ్యాయి. ఇతర జిల్లాలకు చెందిన వారు 1121 మంది ఓటు వేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గంలో 89, పాలకొండలో 138, పార్వతీపురం 167, కురుపాంలో 162 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా నాలుగో రోజు 556 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఎన్నికల ఏర్పాట్ల బాధ్యత సెక్టార్ అధికారులదే

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎన్నికల రోజున పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లన్నీ పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం సెక్టార్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికల సిబ్బందికి సరైన ఆహారం సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మాక్ పోల్ సమయానికి ఖచ్చితంగా జరిగేల చూడాలని, ఆర్ఒ , పిఒ లతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ వద్ద బారికేడింగ్, లైటింగ్ , తాగు నీరు, అవసరమైన చోట జనరరేటర్ ఏర్పాట్లను చేయాలన్నారు. వంద మీటర్ల బయట ఓటరు అసిస్టెంట్ బూత్ ను ఏర్పాటు చేసి బిఎల్ఒను ఇంచార్జ్‌గా పెట్టాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి టిఎ, డిఎ ల చెల్లింపులు , పోల్ రిపోర్ట్‌లు అందించే బాధ్యత సెక్టార్ అధికారులదేనని స్పష్టం చేసారు. పోలింగ్ ప్రారంభం నుండి రెండు గంటల లోపలే అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, ముగిసే లోపల మరల అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్‌కు ఇవిఎంలను చేర్చే వరకు బాధ్యత వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జెసి కార్తీక్, డిఆర్ఒ అనిత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి గెలిస్తే.. మన్యం మరో మణిపూరే

(మొదటిపేజీ తరువాయి)

హర్షధ్వానాలు వ్యక్తం కావడం గమనార్హం. ఇడి, సిబిఐ, ఐటి వంటి స్వయం ప్రతిపత్తి సంస్థలను కేంద్రంలోని బిజెపి గత పదేళ్లగా వాషింగ్ మిషన్‌లోని పౌడర్‌లా ఉపయోగించి, అవినీతిపరులను నీతిమంతులుగా మార్చేసిదంటూ చేసిన సెటైర్లకూ మంచి స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తటస్తులతోపాటు టిడిపి, వైసిపిల పట్ల అసంతృప్తితో వున్నవారు ఇండియా బ్లాక్ బలపర్చిన సిపిఎం, కాంగ్రెస్ అభ్యర్థులను సమర్థిస్తూ చర్చలు మొదలుపెట్టారు. మొత్తంగా బృందా కరత్ రెండురోజుల పర్యటనతో దేశంలో బిజెపి రేపుతున్న మతోన్మాదం, సంపద దోపడీ మరోసారి తేటతెల్లమైంది.

చీపురుపల్లి రాజకీయం రసకందాయం

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో రెండేళ్ల నుంచి ప్రచారం చేస్తున్నారు. తాజాగా జరుగుతున్న ఎన్నికలలో నియోజకవర్గంలోని 120 పంచాయతీలలో బొత్స సత్యన్నారాయణతో పాటు ఆయన తనయుడు బొత్స సందీప్ నాయుడు, మేనల్లుడు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఆయా మండలాల వైసిపి నాయకులు అహర్నిశలూ శ్రమించి బొత్సను గెలిపించేందుకు కృషి చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి కిమిడి కళావెకంటరావును కాస్తా ఆలస్యంగా ప్రకటించినప్పటికీ బొత్సకు గట్టి పోటీ ఇస్తున్నారు. తన అనుభవాన్నంతటిని రంగరించి ప్రచారంలో దూసుకు పోతున్నారు. మొదటిలో వలస నేతకు టిక్కెట్టు ఇచ్చారేమిటి అనుకున్న ఆ పార్టీ నాయకులు, ప్రజలు నేడు ఏ గ్రామానికి వెళ్లినా స్వాగతం పలుకుతుఆన్నరు. టిడిపిలోని గ్రూపులన్నింటినీ ఒక్కటి చేయడంలో సఫలీకృతుడయ్యాడు. అంతే గాకుండా బొత్స సత్యనారాయణకు గత ఎన్నికలలో అండగా ఉన్న మెరకముడిదాం మండలాన్ని తన వైపు తిప్పుకోవడంలో కొంతవరకు విజయం సాధించారు. అయితే ఇక్కడ టిక్కెట్ ఆశించిన, జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున మొదట్లో అలకబూనినప్పటికీ చంద్రబాబు జోక్యంతో కళా వెంకటరావుకు సహకరిస్తున్నారు. పార్టీలో అనుభవం ఉన్న గద్దే బాబూరావు, కుచ్చర్లపాటి త్రిమూర్తులరాజును ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ప్రచారం సాగిస్తున్నారు. దీంతో చీపురుపల్లి నియోజకవర్గంలో పోటీ హోరాహోరీగా సాగుతోంది. పోలింగ్ సమీపిస్తున్న వేళ ఓటర్లను ఏవిధంగా ఆకట్టుకొని తమ వైపు తిప్పుకొంటారో? ఎవరు గెలుపు దిశగా పయనిస్తారో వేచి చూడాల్సిందే.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No 536 of2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **KALLA SURI BABU.**
Name of political party: **JATIYA JANA SENA PARTY.**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Andra Pradesh General Election.**
*Name of Constituency: **No.18, Vizianagaram Assembly Constituency.**
I **KALLA SURI BABU** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

S.I. No.	Name of Court	Case no, and dated.	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	First Addl. Judicial Civil Judge(Junior Division) class Magistrate Vizianagaram	P.R.C. No 2312/ 2022	For Trail	Alleged that the accused is liable for punishment for attempting murder as along with unlawful assembly with dangerous weapon Secs 147,148,149, 307,324 of IPC

(B) Details about cases of convection for criminal offences: **No.**

S.I. No.	Name of Court and date (s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	Not Applicable.	Not Applicable.	Not Applicable.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No 536 of2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **Kolagatla Veerabhadra Swamy.**
Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY.**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Andra Pradesh General Election.**
*Name of Constituency: **No.18, Vizianagaram Assembly Constituency.**
I Kolagatla Veerabhadra Swamy (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

S.I. No.	Name of Court	Case no, and dated.	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	Hon'ble Court of Special Mobile Magistrate at Vizianagaram	CC 704/ 2022 And 10.03.2022	For Trail	Sec. 143,145,341, 188 R/W 149 of IPC. Sec. 3 (X) A.P. TOWN NUISANCE ACT-1989 It is alleged that the accused caused to breach the public peace by wrongfully restraining people from their way with common object and caused nuisance in the town and thus the accused are liable to be punished under the above sections.
2.	Hon'ble Judge Special Court for the Trial of Cases relating to Elected M.Ps and M.L.As; VIJAYAWADA	C.C. NO. 29/2018	For Trail	Secs 143,145,341 R/W 149 IPC. Sec 3 (X) A.P. TOWN NUISANCE ACT 1989. It is alleged that the accused caused to breach the public peace by wrongfully restraining people from their way with common object and caused nuisance in the town and thus the accused are liableto be punished under the above section.

(B) Details about cases of convection for criminal offences: **No.**

S.I. No.	Name of Court and date (s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
	Not Applicable	Not Applicable.	Not Applicable.

అన్ని వేళలా.. అందుబాటులో ఉంటా

- మోడల్ నియోజకవర్గంగా విజయనగరం పార్లమెంట్
- రైతులు, మత్స్యకారులు, యువత అభివృద్ధికి కృషి
- పరిశ్రమల పునరుద్ధరణ, రైల్వే సదుపాయాలు మెరుగుకు చర్యలు
- తీరంలో గుజరాత్ తరహా ఫిషింగ్ హార్బర్ లేదా జట్టీలు
- ప్రజాశక్తితో టిడిపి విజయనగరం ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు

"జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. పూర్వం నుంచీ ఉన్న బొబ్బిలి గ్రోత్‌సెంటర్, కంటకాపల్లి, సారిపల్లి, విటి అగ్రహారం పారిశ్రామిక వాడల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అవసరమైనంత భూమి ఉంది. వీటన్నింటినీ వినియోగంలోకి తెచ్చేందుకు కృషిచేయడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. టిడిపి అధికారంలోకి రాగానే విశాఖ కేంద్రంగా ఐటి పరిశ్రమలు కూడా వస్తాయి."

"ఎక్కడైనా అభివృద్ధిలో రోడ్డు, రవాణా అత్యంత కీలకంగా ఉంటాయి. ఈనేపథ్యంలో రాయ్‌పూర్ - విశాఖపట్నం గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు వేగవంతమయ్యే విధంగా కృషిచేస్తాను. గడిచిన ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. ఈ పనులు త్వరిత గతిన ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుంటాం."

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

నియోజకవర్గ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని విజయనగరం లోక్‌సభ టిడిపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. విజయనగరం పార్లమెంట్ స్థానాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రైతులు, మత్స్యకారులు, నిరుద్యోగ యువతీయువకుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లాలోని మూతపడిన చక్కెర కర్మాగారాలు తెరిపించడంతో పాటు ఒడిదుడుకుల మధ్య ఉన్న ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలు బాగా నడిచే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల భద్రత, అభివృద్ధి కోసం తీర ప్రాంతంలో ఫిషింగ్ హార్బర్ లేదా జట్టీలు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఇటీవల తనను కలిసిన ప్రజాశక్తికి ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే....

విజయ నగరం పార్లమెంట్ పరిధిలో ఎక్కువగా రైతులు, వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, చదువుకున్న నిరుద్యోగ యువత ఎక్కువ మంది ఉన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు, సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా వీరందరి అభివృద్ధి, సంక్షేమం సాధ్యమౌతుందని గట్టిగా నమ్ముతున్నాను. యురవతోలో నైపుణ్యాన్ని మెరుగుపర్చడం ద్వారా పెద్ద ఎత్తును ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించవచ్చు. అందుకు తగిన వనరులు కూడా నియోజకవర్గంలో ఉన్నాయి. సారవంతమైన భూములు ఉన్నాయి. పోలవరం పూర్తి అయ్యాక ఉత్తరాంధ్ర సృజల స్రవంతితో ఆంధ్ర, తాటి పూడి, తోటపల్లి, తారకరామ తదితర జలాశయాలకు అనుసంధానం చేస్తే ప్రతి ఎకరా సస్యశ్యామలం అవుతుంది. ఇందుకోసం ప్రయత్నం చేస్తాను. ముఖ్యంగా మూతపడ్డ భీమసింగి, లచ్చయ్యపేట చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషిచేస్తాను. ఏటా చెరకు మద్దతు ధర పెంచేందుకు అనుగుణంగా ప్రయత్నించాల్సిన అవసరం ఉంది. మరోవైపు జిల్లాలోవున్న ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రాయితీలు ఇచ్చే విధంగా ఒత్తిడిచేస్తాను. తద్వారా మన జిల్లాలో వేలాది మంది ఉద్యోగులు, కార్మికుల ఉపాధికి ఇబ్బంది లేకుండా చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

జిల్లాలోని పురాతమైన రైల్వే వంతెనలు, గేట్లు పునర్నిర్మించేందుకు కృషిచేస్తాను. మానాపురం, చీపురుపల్లిలో చేపట్టిన వంతెనల నిర్మాణం త్వరితగతీన పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తాను. చారిత్రిక విజయనగరం రైల్వేస్టేషను ప్రస్తుత పరిస్థితులు, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆఫీసులకు అనుసంధానంగా తన తరపున ప్రతినిధులను పెట్టి, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తాను.

భోగాపురం ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా పూర్తిచేయాలనే పట్టుదలతో టిడిపి అధినేత చంద్రబాబు ఉన్నారు. అందుకు కేంద్రం తరపున సాయం తెచ్చేందుకు తన వంతు బాధ్యతలు నిర్వహిస్తాను.

ఎచ్చెర్ల, రణస్థలం, భోగాపురం, పూసపాటిరేగ తీరంలో జట్టీలు, ఫిషింగ్ హార్బర్ నిర్మించడం ద్వారా మత్స్యకారుల వలసలు నివారణకు కృషి చేస్తాను. తీరంలో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటుచేసి, వాటికి రహదారి సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉంది.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్, వామపక్ష నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి బొబ్బిలి శ్రీనును గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, వామపక్షాల ఆధ్వర్యాన బుధవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక మయూర జంక్షన్ వద్ద నుండి ఎల్ఐసి ఆఫీస్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ర్యాలీ సాగింది. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని నినాదాలు చేశారు. అనంతరం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మాట్లాడారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఇప్పటికే దేశంలో నరేంద్ర మోడీ , రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాయన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా ఏర్పాటు చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. ఈ నేపథ్యంలో బొబ్బిలి శ్రీనుతోపాటు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అభ్యర్థి బొబ్బిలి శ్రీను మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నడూ లేని విధంగా విపరీతమైన ధరలు పెరిగాయని తెలిపారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే దశల వారీ సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తానని నమ్మించి మోసం చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదాపైనే అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బి.అశోక్, అప్పారావు, ముల్లు నరసింహులు, సివిల్ సప్లై కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
గురువారం
9 మే 2024

హోరాహోరీ పోరు..
గెలిచేది ఎవరు?

- బాబాయ్ అబ్బాయికి సహకరించేనా?
- తనయుడి ప్రచారం తండ్రికి కలిసి వస్తుందా?
- ఇండియా వేదిక అభ్యర్థి ప్రభావమెంత?
- రసవత్తరంగా గజపతినగరం రాజకీయం

గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోరు హోరాహోరీగా సాగుతోంది. ముక్కోణపు పోటీలో గెలిచేది ఎవరు? సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి బొత్సఅప్పలనర్సయ్యకు ఎదురీత తప్పదా? టిడిపి అభ్యర్థికి బాబాయి సహకరిస్తారా? ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఏ మేరకు ప్రభావం చూపుతారు? ఇదీ నియోజకవర్గ ప్రజల్లో జరుగుతున్న చర్చ.

ప్రజాశక్తి -గజపతినగరం

నియోజకవర్గంలో మొత్తంగా 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పోటీలో ఉండగా, టిడిపి అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా డోల శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. మరో ఆరుగురు వివిధ పార్టీల నుంచి పోటీ చేస్తుండగా, నలుగురు స్వతంత్రులు కూడా బరిలో నిలిచారు. గత కొద్దిరోజులుగా టిడిపి, వైసిపి అభ్యర్థులు గ్రామాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అదే సందర్భంలో వైసిపి నుంచి టిడిపిలోకి, టిడిపి నుంచి వైసిపిలోకి రోజుకో పార్టీ మారుతున్న వారితో అయోమయం నెలకొంది. అప్పల నరసయ్యను గెలిపించుకునేందుకు తన కుమారుడు బొత్స సాయి గురునాయుడు సైతం ఈ సారి ప్రచారం చేస్తూ యువతలో నూతన ఉత్సాహం నింపుతున్నారు. టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ రాజకీయాలకు కొత్త అనే భావన లేకుండా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిలా కొత్త ఓటర్లను పార్టీలోకి ఆహ్వానిస్తూ చేర్పులతో కొత్త ఉత్తేజాన్ని నింపు తున్నారు. గజపతినగరం మండలంలో పట్టున్న మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్ వైసిపిని వీడి టిడిపిలో చేరడంతో ఆపార్టీలో జోష్ కనిపిస్తోంది. అంతేకాకుండా తనకు సీటు ఇవ్వలేదని కొన్ని రోజులు అలకబూనిన శ్రీనివాస్ బాబాయ్, మాజీఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు కూడా చంద్రబాబు నాయుడు పర్యటనలో శ్రీనివాస్‌తో చేతులు కలపడంతో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా ముందుకు కదులుతున్నాయి. కానీ ప్రచారంలో మాత్రం ఆయన ఎక్కడా కనిపించడం లేదు. దీంతో ఆయన గ్రూపు వారంతా శ్రీనివాస్‌కు సహకరిస్తున్నట్లా? లేదా? అంటూ చర్చ జరుగుతోంది.

సంక్షేమ పథకాలు,అభివృద్ధిపైనే వైసిపి ఆశలు

వైసిపి అభ్యర్థి అప్పలనర్సయ్యను భూకబ్జాలు,అవినీతి ఆరోపణలు వెంటాడుతున్నాయి. ఇటీవల దత్తిరాజేరు మండలం కె.కొత్తవలసలో ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. గూనాం గ్రామంలో కూడా భూములు కొనుగోలు చేసి బాధితులకు డబ్బులు చెల్లించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గజపతి నగరంలో ప్రధాన రహదారి విస్తరణ లాంటి అభివృద్ధి పనులు తన గెలుపునకు సహకరిస్తాయని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ బలమైన నాయకులు, కేడర్ ఉండడంతో గెలుపు నల్లేరుపై నడకేనని భావిస్తున్నారు.

ఎమ్మెల్యేపై వ్యతిరేకతపైనే టిడిపి ఆశలు

వైసిపి అభ్యర్థిపై ఉన్న అవినీతి ఆరోపణలు, భూ ఆక్రమణలు, ఇసుక మాఫియా, నియోజకవర్గ కేంద్రంలో రహదారి విస్తరణలో చిరు వ్యాపారులను తొలగించడం వంటివి తనకు గెలుపునకు సహకరిస్తాయని టిడిపి అభ్యర్థి శ్రీనివాస్ భావిస్తున్నారు. మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్‌తోపాటు పలు గ్రామాల మాజీ, తాజా సర్పంచులు సైతం టిడిపిలో చేరడం తనకు లాభిస్తుందని చెబుతున్నారు. ఎన్నడూ లేని విధంగా వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు పెరగడం కూడా ప్రభావం చూపుతాయంటున్నారు. మాజీ ఎమ్మెల్యే కెఎ నాయుడు, కరణం శివరామకృష్ణ సహకారం వల్ల తన గెలుపు ఖాయమని భావిస్తున్నారు. అలాగే బొండపల్లి మండలంలోని దేవుపల్లి, బొండపల్లి లాంటి అత్యధిక ఓటర్లున్న గ్రామాల్లో టిడిపి పట్టు సాధించినట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.



ఇండియా వేదికవైపు ప్రజల చూపు

దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నాశనం చేస్తున్న బిజెపితో టిడిపి, జనసేన కూటమి చేతులు కలపడం, వైసిపి కూడా తొత్తుగా వ్యవహించడంతో ఓటర్లు ఇండియా వేదిక బలపరుస్తున్న కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ భావిస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలును అమలు చేయకపోవడం,జగన్ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం వలన ఇండియా కూటమి తరపునుంచి పోటీ చేస్తున్న తనకు ఓటింగ్ పెరుగుతుందని శ్రీనివాస్ భావిస్తున్నారు. అయితే ఈ ముక్కోణపు పోటీలో గెలుపెవరిదో వేచి చూడాల్సింది.

అట్టులేసి.. ఓట్లడిగి..

ప్రజాశక్తి-విజయనగరం కోట

టిడిపి అభ్యర్థి పూసపాటిరే అదితి విజయలక్ష్మి గజపతిరాజు బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. 19వ డివిజన్ లంకాపట్నం, బంగారమ్మ కోలనీ, సోము వీధి, బంగారి వీధి, రామమందిరం ఏరియా, రౌతు వీధి, గోకవీధి, హుకుంపేట ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లంకాపట్నం వద్ద రోడ్డు పక్కన తోపుడు బండిపై టిఫిను అమ్ముతున్న మహిళ వద్దకు వెళ్లి దోసెలు వేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని, పింఛను రూ.4 వేలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, అవనాపు విజయ్ పిల్లా విజయ్ కుమార్ గాడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

దోసె వేస్తున్న టిడిపి అభ్యర్థి అదితి గజపతిరాజు

విద్యావతి ఇంటింటా ప్రచారం

టిడిపి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతికు మద్దతుగా బుధవారం ఆమె సోదరి విద్యావతిదేవి బుధవారం ప్రచారం చేపట్టారు. నగరంలోని 14వ డివిజన్ కుమ్మరి వీధి, శాలి వీధి, కొత్తపేట, పులిగెడ్డవారి వీధి, బ్రాహ్మణ వీధి, కూరాకుల గట్టు ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి, అదితికి మద్దతివ్వాలని కోరారు.

మరో అవకాశమివ్వండి

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశకి-విజయనగరం టౌన్

ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానని డిప్యూటీ స్పీకర్, ఆ పార్టీ అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి అభ్యర్థించారు. బుధవారం నగరంలోని 8వ డివిజన్ లెంక వీధి, లక్క పందిరి వీధి, ఆనంద పేట, దక్షిణ గట్టు, ఆనంద్ ఎన్ క్లేవ్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అడుగడుగునా మహిళలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ మరోసారి తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. వైసిపి నాయకులు డోల మన్మధ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పాలన సాగిందన్నారు. స్థానికంగా కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో అభివద్ధే ధ్యేయంగా అనేక మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ఎన్నో ఏళ్లనాటి సమస్యలు కూడా పరిష్కారమయ్యా యన్నారు. వైసిపి అత్యధిక స్థానాలలో గెలుపొంది రికార్డు సృష్టించబోతుందని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డివిజన్ ఇన్‌ఛార్జి అడారి నగేష్, చిల్లా పుష్ప, పల్లి సన్యాసిరావు, చిట్టెళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజల పక్షాన పోరాడే ఎర్రజెండాను గెలిపించండి

సిపిఎం కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

కురుపాం.. ప్రచారం చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

ప్రజాశక్తి - కురుపాం

ప్రజల పక్షాన నిరంతరం పోరాడి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజల మధ్య నిత్యం ఉంటున్న ఎర్రజెండా పార్టీని గెలిపించాలని ఇండియా బ్లాక్ బలపర్చిన కురుపాం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మండంగి రమణ పిలుపునిచ్చారు. మండలంలోని తిత్తిరి, వబ్బంగి పంచాయతీలో గల ఆవిరి, పులిపుట్టి, టోంపలపాడు, సీడిమానుగూడ, తులసి, పెద తులసి, కాకిలి, తీయాలి, వబ్బంగి గూడ తదితర గిరి శిఖర గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయంటే బూటకపు హామీలు ఇచ్చి ప్రజల ముందుకు బిజెపి, దాని పొత్తు, తొత్తు పార్టీలు వచ్చి ఓట్లు అడుగుతున్నాయని విమర్శించారు. ఆదివాసీలను అడవులను దూరం చేసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నాయన్నారు. జిఒ 3 తీసుకువచ్చి గిరిజనుల హక్కులను బిజెపి కాలరాసిందని విమర్శించారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలను దూరం చేస్తున్న ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలంటే కచ్చితంగా ఎర్రజెండాల పార్టీలే గెలవాలన్నారు. ప్రజలు ఇవన్నీ గమనించి ఎవరైతే మనకు నిత్యం అందుబాటులో ఉండి మన సమస్యల పరిష్కరిస్తారో గ్రహించాలని, చట్టసభల్లో ఆదివాసీల గొంతు వినిపించాలంటే కచ్చితంగా సిపిఎం అభ్యర్థులు గెలవాలని అసెంబ్లీ, పార్లమెంటు రెండింటికీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తమకు గెలిపించి, చట్టసభలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు టివి రమణ, ఎం.అడ్డమేశ్వరరావు వి.వాసు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : అరకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి పి.అప్పలనర్సను గెలిపించాలన్ని పాలకొండ, భామిని మండలాల్లోని పలు గ్రామాల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి ప్రచారం నిర్వహించారు.

కొమరాడ : మండలంలోని పొడుగువలస, శిఖవరం, కోరిషీల, లాబేసు, తులసివలస, బందవలస, కెమిశీల, తాడంగివలస, పూజారిగూడ, మగ్రిగూడ, రావికోన, కుంభకోట, పాలెం, చెక్కవలస, మాదలంగి, తొడుము, కొట్టులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వి.ఇందిర మాట్లాడుతూ బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించడం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇండియాకూటమి అభ్యర్థుల గెలుపు ద్వారా రాజ్యాంగం పరిరక్షించబడుతుందని, కావున సిపిఎం కురుపాం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మండంగి రమణ, అరకు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సకు సుత్తీ, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కొల్లి సాంబమూర్తి, ఎ.జగన్మోహనరావు, అలమండ సురేష్, గిరిజన సంఘం నాయకులు రామారావు, రాజశేఖర్ పాల్గొన్నారు.

గరుగుబిల్లి: సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మండలంలోని కొంకడివరం, నందివానివలస, గిజబలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బివి రమణ, బంటు దాసు, కరణం రవీంద్ర తదితరులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అవలంబిస్తున్న విధానాలతో వ్యవసాయ, పారిశ్రామిక రంగం, చిల్లర వర్తకం పూర్తిగా దెబ్బ తిన్నాయని, ఈ నేపథ్యంలో బిజెపిని, దాని మిత్రపక్షాలను ఓడించడం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బంటు దాసు మాట్లాడుతూ ఇండియాబ్లాక్ అభ్యర్థుల గెలుపు కోసం చైతన్యం కల్గి ఓటు వేయాలని తెలిపారు. ఇండియా బ్లాక్ గెలుపు ద్వారా దేశంలో రాజ్యాంగం పరిరక్షించబడుతుందని, కావున సిపిఎం కురుపాం నియోజకవర్గ అభ్యర్థి ముండంగి రమణ, సిపిఎం అరకు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పాచిపెంట అప్పల నర్సకు సుత్తీ, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

గరుగుబిల్లి.. సిపిఎం అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

వీరఘట్టం: భారత రాజ్యాంగాన్ని పరిరక్షణతో పాటు దళిత, గిరిజనుల హక్కులను కాపాడుకోవాలంటే ఇండియా వేదిక బలపరిచిన అరకు పార్లమెంటు సిపిఎం అభ్యర్థి పాసిపెంట అప్పల నరసను గెలిపించాలని మండలంలోని నడుకూరు, విక్రంపురం, నడిమికెళ్ల, చలివేంద్రి, దశమంతపురం, నర్సిపురం, తదితర గ్రామాల్లో సిపిఎం జిల్లా నాయకులు కె.మోహనరావు, సిహెచ్ అమ్మన్నాయుడు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అప్పలనరసను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అలాగే పాలకొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సవర చంటిబాబు హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎన్ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

భామిని.. మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి

గుమ్మలక్ష్మీపురం : రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి, పార్లమెంట్‌కు పంపించినాడే గిరిజనుల కష్టాలు చేరుతాయని సిపిఎం మండల కార్యదర్శి పి తిరుపతిరావు అన్నారు. మండలంలోని చాపరాయి బిన్నిడి, రాయగడ జమ్మూ గ్రామాల ప్రచారం నిర్వహించారు. సిపిఎం అరకు, కురుపాం అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గిరిజన హక్కుల కోసం సిపిఎంని గెలిపించండి

మెంటాడ : గిరిజన హక్కుల కోసం సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు రాకోటి రాములు కోరారు. బుధవారం మెంటాడ మండలంలోని పనుకువానివలస, తమ్మిరాజుపేట, గుర్ల, రాబ, రొంపల్లి, నెల్లిగుడ్లు పలు గ్రామాల్లో సిపిఎం శ్రేణులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు, గిరిజనులకు తీరని అన్యాయం చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తోందని తెలిపారు. ఎన్నికలలో గిరిజన హక్కుల రక్షణ కోసం పోరాడుతున్న సిపిఎంకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు, జానకిరామ్, పెదరాం, హరికృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి-బొబ్బిలి

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎట్టిపరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని బొబ్బిలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.సాయిశ్రీ అన్నారు. బుధవారం ఆర్‌డిఒ కార్యాలయంలో సాధారణ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బందితో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఎవరికి నిర్దేశించిన విధులను వారు సమయానుసారం హాజరై బాధ్యతగా నిర్వర్తించాలని చెప్పారు. అలసత్వం, పనిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బందికి ఎలాంటి మినహాయింపులు ఉండవని, తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి 12న వచ్చే పోలింగ్ సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్రంలో సెక్టార్ వారిగా కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల అనంతరం పోలింగ్ సామగ్రి అప్పగించడానికి విజయనగరం జెఎన్‌టియు-జివిలో రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎఎల్ఎంటి జెసి రాజు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎఆర్‌ఒలు త్రినాథరావు నాయుడు, రాజ్యలక్ష్మి, రాజారావు, సులోచనరాణి, మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి, ఎలక్షన్ డిటి సాయికృష్ణ, డిటి చిన్నారావు, ఎఎస్ఒ సురేష్ కుమార్, సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భోగాపురం: మాట్లాడుతున్న ఎస్‌పి దీపికా పాటిల్

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి: జిల్లా ఎస్‌పి

భోగాపురం: ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్‌పి దీపిక పాటిల్ మత్స్యకారులకు సూచించారు. మండలంలోని తీర ప్రాంత గ్రామమైన ముక్కాం గ్రామంలో బుధవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో వివాదాలకు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ఎవరు ఉండరాదన్నారు. ఎవరైనా వివాదాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అందుకు పూర్తి భద్రత పోలీసుల నుంచి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఆర్ గోవిందరావు, సిఐ ఎ.రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సజావుగా ఎన్నికల నిర్వహణకు చర్యలు: డిఎస్‌పి మహేంద్ర

రేగిడి: రానున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిఎస్‌పి మహేంద్ర కోరారు. బుధవారం రాజాం తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఒ జోసెఫ్ ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థులు, ఏజెంట్లతో ఎన్నికల నియమావళి, అనుసరిం చాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 286 కేంద్రాల్లో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ వద్ద 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయని తెలిపారు. ఓటర్లను ఆటోలు, రవాణా వాహనాల ద్వారా తరలించడం వంటివి చేయరాదన్నారు. పోలింగ్ స్టేషన్లో ప్రచారం చేయడం, ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ పంచడం, సింబల్స్‌ని చూపించడం వంటివి చేయరాదని సూచించారు. సమావేశంలో రాజాం తహశీల్దార్ ఎస్.కృష్ణం రాజు, ఎలక్షన్ డిటి ప్రకాశ్, రాజాం టౌన్ ఇన్‌స్పెక్టర్ డి.మోహన్‌రావు, రూరల్ సిఐ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిచేయాలి

ప్రజాశక్తి-విజయనగరం

పోస్టల్ ఓటింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశించారు. జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆమె బుధవారం సందర్శించారు. ఓటింగ్ ప్రక్రియను, ఏర్పాట్లను పరిశీలించారు. వీలైనంత వేగంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ కె.సందీప్‌కుమార్, డిఆర్‌డిఎ పీడీ ఎ.కల్యాణచక్రవర్తి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, మెప్మా పీడీ సుధాకరరావు, మున్సిపల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్ట ఏర్పాట్లు

ఎన్నికల రోజు ఏర్పాటు చేసే రిసెప్షన్ సెంటర్ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని వేదిక ఇన్చార్జులను కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగురూముల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. నిర్ధేశిత నమూనాలో, కట్టుదిట్టంగా స్ట్రాంగ్‌రూములను ఏర్పాటు చేయాలన్నారు. పర్యటనలో వేదిక ఇన్‌ఛార్జులు ఎస్‌సి కార్పొరేషన్ ఇడి సుధారాణి, డిప్యుటీ సిఇఒ కె.రాజ్‌కుమార్, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

9 జిల్లాలు దాటి వచ్చి....

ప్రజాశక్తి - పాలకొండ

పాలకొండకు కావూరి రాజశ్రీ ఏలూరు జిల్లాలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. సాంకేతిక కారణాల వల్ల ఆమెకు బ్యాలెట్ ఓటు ఏలూరు బదిలీ కాలేదు. దీంతో ఆమె ఎన్నికల విధుల శిక్షణ పూర్తి చేసుకొని హుటాహుటిన పాలకొండ చేరుకొని ప్రజాస్వామ్యం తనకు కల్పించిన ఓటుహక్కును బాధ్యత గల పౌరురాలిగా ఓటేసి తిరిగి ఏలూరు పయనమయ్యారు. ఇంట్లో వుండి కూడా ఆమడ దూరం కూడా కదల కుండా బద్దకించి "పోలింగ్ బూత్" చేరకుండా అలసత్వం చూపి వారు ఈ ఉపాధ్యాయిని చూసైనా స్ఫూర్తి పొందాలని పలువురు సూచిస్తున్నారు.

గీతకు మద్దతుగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-విజయనగరం కోట

తాను చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశమివ్వాలని స్వతంత్ర అభ్యర్థి మీసాల గీత అన్నారు. ఆమెకు మద్దతుగా నగరంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. తన ఇంటి వద్ద ప్రారంభమైన ర్యాలీ విటి అగ్రహారం, అయ్యన్న పేట, బిసి కాలనీ గుండా సాగింది. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ తాను స్వార్థం కోసం కాకుండా సేవా భావంతో పోటీ చేస్తున్నానని తెలిపారు. విద్య వైద్య ఆరోగ్య సౌకర్యాలు కోసం కృషి చేస్తానన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

ఉపాధిహామీ చట్టాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్సే

ప్రజాశక్తి -విజయనగరం కోట

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేని విజయనగరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సుంకర సతీష్ కుమార్ అన్నారు. బుధవారం విజయనగరం మండలంలో కొండకరకాం, ద్వారపూడి, గుంకలాం గ్రామాల్లో చెరువు పనుల వద్దకు వెళ్లి ఉపాధి కూలీలతో మాట్లాడారు. దేశ భవిష్యత్తు బాగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. దేశంలో మోడీ, రాష్ట్రంలో వైసిపి వచ్చిన తరువాత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని అన్నారు. ఉత్తరాంధ్రకు గుండెకాయలాంటి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను బిజెపి ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని తెలిపారు. ఉపాధి కూలీలకు రెండు పూటలా పనులు పెట్టి కనీస వేతనం లేకుండా చేస్తోందన్నారు. ఈ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎమ్‌డి షరీఫ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలనుద్దేశించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి సతీష్

వరల్డ్ రెడ్‌క్రాస్ డే వేడుకలు

శృంగవరపుకోట : వరల్డ్ రెడ్ క్రాస్‌డే వేడుకల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం రెడ్ క్రాస్ టెంట్లను ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఎస్‌కోట ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ నీల మాట్లాడుతూ మానవాళికి సేవ చేయటంలో రెడ్ క్రాస్ సొసైటీ ముందుంటుందన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గ్లోబల్‌లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు మానవాళికి సేవ చేయడంలో ముందుం టుందని అన్నారు. అత్యవసర సమయంలో రోగులకు రక్తాన్ని అందించి గొప్ప దాతృత్వం వహి స్తుందన్నారు. ముందుగా రెడ్ క్రాస్, ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు నోబుల్ శాంతి బహుమతి గ్రహీత కీర్తిశేషులు హెంద్రీ డ్యూనంత చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కేంద్ర కమిటీ రోగులు సేద తీరడానికి ఇచ్చిన టెంటును ఆసుపత్రి ఆవరణలో ఆమె ప్రారంభిం చారు. కార్యక్రమంలో సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ వైస్ చైర్మన్ ఏ మల్లేశ్వరరావు, జిల్లా మేనేజ్మెంట్ కమిటీ మెంబర్ దొడ్డి సూర్యారావు, ఏరియా హాస్పిటల్ బయో మెడికల్ ఇంజనీర్ బి శ్రీకాంత్, డాక్టర్ శ్రీనివాస్, హెడ్ నర్స్ సరోజినీ, సబ్ డిస్టిక్ బ్రాంచ్ ఎస్ కోట కోశాధికారి శ్రీనాథ్ వెంకన్నబాబు, ఎంసీ నెంబర్లు కె.కొండలరావు మాస్టారు, వానపల్లి రమేష్ మాస్టర్, కార్యదర్శి జి ధనుంజయ్, లైఫ్ మెంబర్ డి పూర్ణచందు, జూనియర్ మెంబర్లు వి లోకేష్, ఎం మురళి పాల్గొన్నారు.

వాహనాల్లేక ప్రసవ వేదనతో ఇబ్బందులు పడుతున్న గర్భిణి అర్జన్న

గిరిజన గర్భిణీకి తప్పిన ముప్పు

రోడ్డు సౌకర్యం లేక గిరిజనుల ఆవేదన

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

మండల కేంద్రానికి కోతవేటులో ఉన్న అర్నాడవలసకు కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడంతో మంగళవారం రాత్రి ఆ గ్రామానికి చెందిన ఆరిక అర్జన్న ప్రసవ వేదనతో తీవ్ర ఒత్తిడికి గురైంది. రహదారి సౌకర్యం లేక 108 కూడా రాలేని పరిస్థితుల్లో అతి కష్టంపై ఆమెను ఆటోపై ఎక్కించి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న జియ్యమ్మ వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం డాక్టర్ జగదీష్ చికిత్స అందించగా ఆమె ప్రసమైంది. అయితే ఆటోలో రావడంతో తీవ్రంగా రక్తస్రావం కావడంతో ఆమెను మెరుగైన చికిత్స కోసం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆ గ్రామానికి చెందిన గిరిజనులంతా రహదారి సౌకర్యం లేక ఇలాంటి పరిస్థితుల్లో ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ గ్రామానికి కనీసం గ్రావెల్ రోడ్డు సౌకర్యానైనా కల్పించాలని వారంతా కోరుతున్నారు. దీనిపై కలెక్టర్, ఐటిడిఎ పిఒ స్పందించాలని గిరిజనులంతా కోరారు.

కోలగట్లకు మద్దతుగా మహిళల బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి విజయాన్ని కాంక్షిస్తూ నగరంలో వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యాన భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో మహిళలు కోలగట్లకు మద్దతుగా నినాదాలు చేశారు. కోలగట్ల నివాసం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, కోట, దాసన్నపేట, ఖాదర్ నగర్, ప్రేమ సమాజం, మూడు లాంతర్లు, కన్యకా పరమేశ్వర ఆలయం, సిఎంఆర్ జంక్షన్, రైల్వేస్టేషన్, ఆర్‌టిసి కాంప్లెక్స్, అంబేద్కర్ జంక్షన్ మీదుగా మళ్లీ కోలగట్ల నివాసానికి చేరింది. ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోలగట్ల వీరభద్ర స్వామి తోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతత్వంలో సంక్షేమ, అభివృద్ధి పాలన సాగుతుందన్నారు. ఎన్నికలలో పార్లమెంట్ సభ్యునిగా బెల్లాన చంద్రశేఖర్‌కు, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్ర స్వామికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముచ్చులయా యాదవ్, ఎఎంసి చైర్‌పర్సన్ శశి భార్గవి, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ లెంక వరలక్ష్మి, బిసి నాయకులు గదుల సత్యలత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మహిళ నాయకులు, కార్యకర్తలు, కోలగట్ల అభిమానులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక సమస్యలపై హామీలు ఇవ్వండి

ప్రజాశక్తి - బొబ్బిలి

నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి ఎన్నికల్లో పోటీ చేసే ప్రధాన పార్టీల అభ్యర్థులు హామీలు ఇవ్వాలని లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి సురేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో నియోజకవర్గ సమస్యల జాబితాను విడుదల చేశారు. పట్టణంలో బజారు రోడ్డు, ఫూల్‌బాగ్ రోడ్డు విస్తరణ పనులు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని, రైతు బజార్ ఏర్పాటు చేయాలని, గ్రంథాలయానికి సొంత భవనం నిర్మించాలని, గ్రోత్ సెంటర్లో మౌలిక సౌకర్యాలు కల్పించి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పారాది, భోజరాజపురం వంతెనలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సీతంపేట

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నదొర, డిప్యూటీ డిఇఒ నారాయుడు విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు హడ్డుబంగి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, మల్లి బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిక్షణా తరగతులను వీరు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఈ నాలుగు వారాలు కష్టపడితే ఉత్తీర్ణత తప్పనిసరిగా సాధించవచ్చని, మీరు మళ్లీ కళాశాలలో చేరవచ్చునన్నారు. కావున ప్రత్యేక శ్రద్ధతో చదవాలని కోరారు. విద్యతో పాటు భోజనం వసతి సౌకర్యాలు కూడా ఉన్నాయని, దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈనెల 24 నుంచి జరగబోవు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు బాగా అభ్యాసం చేయాలన్నారు. వీరితో పాటు ఎఎంఒ కోటి బాబు, సిఎంఒ చిరంజీవులు, జిసిడిఒ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు బి ఉమావాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డిడి, డిప్యూటీ డిఇఒలు

ప్రజాశక్తి
7
గురువారం 9 మే 2024

నీటివనరులు చెంతనున్నా.. తాగునీటికి కటకట

- నాలుగు రోజులకోసారి తాగునీరు
- వర్షాకాలంలో బురద ... వేసవిలో రంగు మారిన నీరు
- పాలకుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా ఆగిన ఎఐఐబి ప్రాజెక్ట్ పనులు

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణానికి కూత వేటు దూరంలో తోటపల్లిలో రిజర్వాయర్‌లో జలవనరులు పుష్కలంగా ఉన్నా పట్టణ ప్రజలకు తాగు నీరు సరఫరా చేయడంలో పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని నమ్మబలికన పాలకులు ఆ తర్వాత ప్రజల సమస్యలను పట్టించుకొనే పరిస్థితి లేదు. ప్రతి ఏటా వర్షాకాలంలో అధిక వర్షాలు కురిసిన సందర్భంలో తోటపల్లి జలాశయంలో అధికంగా నీరు చేరడంతో బ్యారేజ్ గేట్లు ఎత్తివేయడంతో ఇన్ ఫిల్ట రేషన్ బావుల్లో బురద నీరు చేరి మునిగిపోవడంతో కుళాయిల ద్వారా బురద నీరు సరఫరా జరుగుతుంది. దీంతో పట్టణ ప్రజలు గత్యంతరం లేక ఆ బురద నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవిలో తోటపల్లి జలాశయంలో నీటి నిల్వలు తగ్గడంతో బ్యారేజ్ గేట్లను ఇరిగేషన్ అధికారులు మూసివేయడంతో ఇన్ ఫిల్టరేషన్ బావుల్లోకి నీరు చేరకపోవడంతో వాటిని నింపేందుకు అధికారులు నదీ ప్రవాహానికి అడ్డంగా ఇసుక బస్తాలు వేయడం, అదనపు మోటార్లతో నీరు తోడి బావుల వైపు మళ్లించడం వంటి పనులు చేపడుతూ పట్టణ ప్రజలకు అరకొరగా నీటినీ సరఫరా చేస్తున్నారు. ఈ నీరు కూడా రంగుమారి సరఫరా జరగడం విశేషం. క్లోరినేషన్ ప్రక్రియ కూడా సక్రమంగా జరగడం లేదని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇలా పట్టణానికి తాగునీటి సరఫరాపై అటు పాలకులకు, ఇటు అధికారులకు చిత్తశుద్ధిలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పట్టణంలో జనాభా సుమారుగా 70 వేలమంది. ఉన్న కొళాయి కనెక్షన్లు 6,500, పైపులైన్ల విస్తీర్ణం 26 కిలోమీటర్లు, పట్టణ ప్రజలకు అవసరమైన నీరు 8 ఎంఎల్‌డి, ప్రస్తుతం సరఫరా జరుగుతున్నది 5ఎంఎల్‌డి లు.

టిడిపి ప్రభుత్వ హయాంలో పట్టణంలో కుళాయిలు ద్వారా 24 గంటలు తాగునీరు సరఫరా చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు పనులను రూ.62 కోట్లతో ఎఐఐబి సహకారంతో అప్పటి పాలకవర్గ కౌన్సిల్ సభ్యులు

ట్యాంకు నీరు పట్టుకుంటున్న పార్వతీపురం పట్టణ వాసులు

ఆమోదం తెలిపి హుటాహుటిన టెండర్లను కూడా పిలిచి పనులను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఎన్నికల కోడ్ రావడంతో అప్పటికి ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం సమగ్ర రక్షిత మంచినీటి పథకం కింద రూ.63 కోట్లు ఎమ్మెల్యే అలజంగి జోగారావు మంజూరు చేయించారు. ఈ మేరకు గతేడాది సెప్టెంబర్ 14న ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అధికారులు టెండర్లను పిలిచి పట్టణంలో 26వ వార్డులో గల పండా వీధిలో పనులను ప్రారంభించి పైపులను వేశారు. అయితే సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు చెల్లించకపోవడంతో ఈ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో ఈ ఏడాది వేసవిలో కూడా పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తప్ప లేదు.

పట్టణం ప్రజలకు తాగునీరు సరఫరా చేసేందుకు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి ఏటా రూ.కోటీ 50లక్షలు విద్యుత్ ఛార్జీలు, క్లోరినేషన్, అదనపు పరికరాలు, పైపులైన్ మరమ్మతులు, లవణాలు, రసాయనాలకు, ఖర్చు చేస్తూన్నారు. అయినప్పటికీ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరా ఇచ్చే దాఖలాల్లేవు. దశాబ్ద కాలంగా పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదని చెప్పవచ్చు. పట్టణంలో కొత్తగా వెలసిన కాలనీలకు తాగునీటి పైపులైన్లు కూడా లేని పరిస్థితి ఆయా కాలనీలకు అపార్ట్మెంట్లకు రెండు రోజులకు ఒకసారి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా జరుగుతుంది. ఈ సమస్య పరిష్కారం కోసం పాలకవర్గ కౌన్సిల్ సభ్యులు ప్రతి నెలా జరిగే సాధారణ సమావేశంలో అధికారుల తో మాట్లాడుతున్నారే తప్ప తోటపల్లి వద్ద ఉన్న తాగునీటి సరఫరా జరిగే పంపు హౌస్ వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించే దాఖలాల్లేవు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి శుద్ధ జలాలు సరఫరా

తాగునీటి సరఫరా అరకొరగా జరుగుతున్న మాట వాస్తవమే. వేసవిలో బ్యారేజ్ గేట్లను ఇరిగేషన్ అధికారులు వేయడం వల్ల ఇన్‌ఫిల్టరేషన్ బావుల వద్దకు నీరు చేరకపోవడంతో అదనపు మోటార్లతో నదీ జలాలను బావుల వైపు మళ్లిస్తున్నాం. బావుల చుట్టూ ఇసుక మేటలను తొలగించడం వల్ల చిన్న పాటి రంధ్రాల కారణంగా బావుల్లోకి నేరుగా నీరు చేరడం వల్ల వేసవిలో అప్పుడప్పుడు రంగు మారి నీరు సరఫరా జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ జరిగిన వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి శుద్ధ జలాలను పట్టణ ప్రజలకు సరఫరా చేస్తాం. ఎఐఐబి ప్రాజెక్టు పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తాం.

కిరణ్‌కుమార్,
మున్సిపల్ డిఇ, పార్వతీపురం.

రావికోనలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

మండలంలో గిరిజన పంచాయితీ అయిన రావికోనలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ దాని ఉల్లంఘిస్తూ అధికార వైసిపి కార్యకర్తలు చట్టవ్యతిరేకానికి పాల్పడుతున్నారని వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ కద్రక రామస్వామి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ అధికార వైసిపి కార్యకర్తగా ఉంటున్న అడ్డూరువలసకు చెందిన అల్లూరి రామకృష్ణ రావికోన పంచాయితీ పరిధిలో గల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేసి వైసిపి స్టిక్కర్లు ఇంట్లో అతికించి ప్రచారం చేస్తున్నారు. ఇలా చేయడం ఎంతవరకు న్యాయమని సిపిఎం తరపున తాము ప్రశ్నిస్తున్నామన్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారి, సూక్ష్మ పరిశీలకులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్ష, వామపక్ష పార్టీలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలోనూ సిద్ధం పేరుతో ఉన్న స్టిక్కర్లు కనబడుతున్నాయని, వెంటనే వాటిని అంటిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ఎలక్షన్ కోడ్ ఉండగా ఇటువంటి స్టిక్కర్లు అంటించకూడదని తెలిసి కూడా ఈ పని చేస్తున్నారంటే వారి పైన చర్యలు తీసుకోకపోతే మిగతా ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.

రావికోనలో ఇంటి గోడకు అతికించిన వైసిపి స్టిక్కర్

నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - కొమరాడ

నవధాన్యాల సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ ఎన్ఎఫ్ఎ ఆర్.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గంగరేగువలసలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు కలిసి 30 రకాల విత్తనాలు నవధాన్యాలు కీట్ల తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నవధాన్యాలు సాగు వల్ల భూమిలో జీవవైవిధ్యం పెరుగుతుందన్నారు. నేలలో నీటినిల్వ సామర్థ్యం పెరుగుతుందని, నేలలో మేలు చేసే సూక్ష్మజీవులు పెరుగుతాయని తెలిపారు. రైతు మిత్రులైన వానపాములు పెరుగుతాయని, నవధాన్యలు వేసిన 45 రోజుల్లోపు భూమిలో కలియ దున్నడం వల్ల ప్రధాన పంటకు అవసరమైన సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లభించడంతో పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. పశువుల దాణాకు కూడా ఉపయోగపడుతుందన్నారు. ఇంటి అవసరాలకు ఆకు, కూరగాయలు లభిస్తాయన్నారు. నవధాన్యాలు వేయడం వల్ల దిగుబడి పెరుగుతాయని, కలుపు నివారణ జరుగుతుందని రైతులకు వివరించారు. అనంతరం మండల యాంకర్ ప్రసాద్ రైతులకు పలు సూచనలు. సలహాలు అందజేసి వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి మణమ్మ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐఆర్‌పిలు, రైతులు పి.లక్ష్మి, పద్మావతి, పి.రూపవతి, చంద్రశేఖర్, అనసూయ పాల్గొన్నారు.

పట్టణంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పాలన కావాలంటే వైసిపికి ఓటు వేయాలని పట్టణ జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు కోరారు. బుధవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి 21వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. గడచిన ఐదేళ్ల పేదలకు కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. కరోనా సమయంలో ఎలాంటి ఆటంకం లేకుండా పథకాలను కొనసాగించిన ఘనత సిఎం జగన్‌దేనని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వుండే నాయకుడు రాజన్నదొర అని చెప్పారు. పేదల కష్టసుఖాలు బాగా తెలిసిన నాయకుడిగా, అవినీతి ఆరోపణలు లేని మంత్రిగా గుర్తింపు పొందిన రాజన్నదొరను, ఎంపి అభ్యర్థి తనూజారాణికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరి చిన్ని దొర వున్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి పెదపధం పంచాయతీ పరిధిలో గల పాలికవలస, మిర్తివలస, రామస్వామివలస గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కి సమానంగా ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వాన్ని వద్దనుకుంటే ప్రజలే నష్టపోతారని చెప్పారు. కూటమి నాయకులే చెపుతున్నారని చెప్పారు.గతంలో ఇచ్చిన హామీ లను అమలు చేసే అలవాటు టిడిపి కి లేదన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర,ఎంపీ అభ్యర్థి తనూజా రాణి కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని పద్మావతి కోరారు.

బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - సాలూరు

రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బీసీల హక్కుల కోసం, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మువ్వల జ్ఞాన ప్రకాశం చెప్పారు. బుధవారం ఆయన బిఎస్పీ ఎంపి అభ్యర్థి లహరితో కలిసి మండలంలో దత్తివలస, జనవరి వలస, అన్నంరాజువలస గ్రామాల్లోనూ, పాచిపెంట మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదేళ్ళుగా రాష్ట్రాన్ని పాలించిన టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ బీసీల పట్ల నిర్లక్ష్యం వహించాయని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికీ రహదారి, తాగునీటి సౌకర్యం లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని, గిరిజన జీవన విధానంలో ఎలాంటి మార్పు లేదని చెప్పారు. బహుజనుల జీవితాల్లో మార్పు రావాలంటే ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల గుర్తు ఏనుగు పై ఓటు వేయాలని జ్ఞాన ప్రకాశం కోరారు.ఆయన వెంట దళిత నాయకులు గొంప ప్రకాశరావు వున్నారు.

కిచ్చాడలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

సమస్యాత్మక గ్రామాల్లో ఎస్‌పి పర్యటన

ప్రజాశక్తి - కురుపాం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో గల సమస్యాత్మక గ్రామాలైన కురుపాం, కిచ్చాడ పోలింగ్ కేంద్రాలను బుధవారం సాయంత్రం ఎస్పీ విక్రాంత్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల స్థితి గతులు, మౌలిక వసతులు, విద్యుత్, రవాణా, భద్రతాపరమైన ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎస్‌పి వెంట పాలకొండ డిఎస్పీ జివి కృష్ణారావు, ఎల్విన్‌పేట సిఐ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడూ పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

ఇతర జిల్లాల్లో ఓటు హక్కు కలిగి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని మరో రోజు పొడిగించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు స్థానిక ఎస్‌విడి కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈనెల 5 నుంచి నాలుగు రోజుల పాటు అవకాశం కల్పించామని,ఇంకా మిగిలిన వారికి అదనంగా గురువారం కూడా అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తులు సమర్పించిన ఇతర జిల్లాలకు చెందినవారంతా ఉద్యోగులు ఎస్‌విడి కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఈనెల 9న కూడా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో నాలుగు నియోజక వర్గాల కేంద్రాల్లో సైతం ఫెసిలిటేషన్ కేంద్రాలు గురువారం పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.గోపాలకృష్ణ ఒక ప్రకటన తెలిపారు. ఈనెల 9 నుంచి జూన్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. iti.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిట్టర్, ఎలక్ట్రిషన్, వెల్డర్, కంప్యూటర్ ఆపరేటర్, మెకానికల్, ఎలక్ట్రిషన్ తదితరులు ట్రేడ్లులో సీట్లు భర్తీ చేస్తున్నట్టు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు టెన్త్ క్లాస్ మార్క్ షీట్ ఈబీసీ క్యాస్ట్ సర్టిఫికేట్ ఆధార్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

హైజనిక్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - గరుగుబిల్లి

రెడ్‌క్రాస్ దినోత్సవం సందర్భంగా మండలంలోని తోటపల్లి గ్రామస్తులకు హైజనిక్ కిట్లను ఎపి ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు బుధవారం పంపిణీ చేశారు. తొలుత ఆయన జట్టు ఆశ్రమంలో సాగువుతున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామస్తులకు ఈ కిట్లును పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైజనిక్ కిట్లు పంపిణీ చేస్తున్న శంకరరావు, శ్రీరాములు

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సిఆర్‌టిలందర్నీ రెన్యువల్ చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలందర్నీ రాబోయే విద్యాసంవత్సర ప్రారంభంలోనే రెన్యూవల్ చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం పార్వతీపురంలో జరిగిన సీఆర్టీల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత పోరాటాల ఫలితంగా రెగ్యులర్ అయిన సిఆర్టీ లందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కృషి చేయాలని కోరారు. ఏ సమస్య పరిష్కారమైనా పోరాటాల ద్వారానే సాధ్యమని తెలిపారు. సీఆర్టీల పోస్ట్ లను డీఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రెగ్యులర్ అయిన ప్రతి సిఆర్‌టి అత్యంత బాధ్యతతో ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, ఆర్.మోహనరావు, ఎస్. కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్షుడు తోట రమేష్, సిఆర్‌టిల నాయకులు రాజగోపాల్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

జామిలో ప్రచారం చేస్తున్న ప్రజాశాంతి పార్టీ విశాఖ ఎమ్‌పి అభ్యర్థి కెఎ పాల్

వైసిపి, టిడిపిలను నమ్మొద్దు

ప్రజాశాంతి పార్టీ విశాఖ ఎమ్‌పి అభ్యర్థి కె.ఎ.పాల్

ప్రజాశక్తి - జామి /శృంగవరపుకోట

రాష్ట్రంలో వైసిపి, టిడిపిలను నమ్మొద్దని ప్రజాశాంతి పార్టీ విశాఖ ఎమ్‌పి అభ్యర్థి డాక్టర్ కె.ఎ.పాల్ ప్రజలను కోరారు. బుధవారం శృంగవరపుకోట, జామిలో ఆయన ప్రచారం చేశారు. విశాఖపట్నం అభివృద్ధికి పాటుపడతానని ఆయన అన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. పేదవాడు వెయ్యి రూపాయలు కోసం పడరాని పాట్లు పడుతుంటే, రాజకీయ నాయకులు రూ.కోట్లు గడిస్తున్నారని ఆరోపించారు. ప్రజాశాంతి తరపున విశాఖ ఎమ్‌పిగా పోటీ చేస్తున్న తనను కుండ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

చంద్రబాబు సభ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - కురుపాం

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గురువారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాం పర్యటన నేపథ్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరచర్ల వీరేశ్ చంద్రదేవ్ కురుపాంలో గల సాయిరాం గుడి సమీపాన గల మైదానంలో హెలిప్యాడ్ ల్యాండింగ్ అయిన స్థలం, రావాడ కూడలి వద్ద జరుగు సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు చంద్రబాబు సభకు చేరుకుంటారని, కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, తదితరులు ఉన్నారు.

చంద్రబాబు సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు వీరేష్‌చంద్రదేవ్

ప్రతిఒక్కరూ ఓటు వేయాలి

- ఎన్నికల పరిశీలకులు తలాత్ పర్వేజ్
- స్వీప్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ ఓటు వేసి, జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ర్యాలీని కలెక్టరేట్ వద్ద పరిశీలకులు తలాత్ పర్వేజ్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ప్రారంభించారు. స్వయంగా మోటార్ సైకిల్ నడిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈర్యాలీ ఆర్అండ్‌బి జంక్షన్, మయూరి, ఆర్‌టిసి కాంప్లెక్స్, అంబేద్కర్ జంక్షన్, కోట, మూడు లాంతర్లు, గంటస్తంభం మీదుగా రాజీవ్ క్రీడా మైదానం వరకు సాగింది. ఇక్కడ మానవహారాన్ని నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు తలాత్ పర్వేజ్ మాట్లాడుతూ, . ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న ఈ ఎన్నికలు, ప్రజాస్వామ్య మనుగడకు మూలాధారమని పేర్కొన్నారు. ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా ఈమహాక్రతువులో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు వివిధ రూపాల్లో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ, ప్రతీఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శతశాతం ఓటింగ్ నమోదు చేసే దిశగా జిల్లా యంత్రాంగం స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. దీనిలో భాగంగా పౌరులకు ఓటు వినియోగంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళలు, యువ ఓటర్లంతా ముందుకు వచ్చి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, సిపిఒ పి.బాలాజీ, జిల్లా సైనిక సంక్షేమాధికారి డాక్టర్ సత్యప్రసాద్, ఎపిఎంఐపి పీడీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, డిఎస్‌డిఒ వెంకటేశ్వర్రావు, లైజనింగ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్, రీసోర్స్ పర్సన్ పద్మనాభం, మెప్మా అధికారులు, సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

ప్రజాశక్తి-విజయనగరం కోట

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత అందరిపైనా ఉందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు అన్నారు. విజయనగరం పరిధిలో జమ్ము నారాయణపురం దగ్గర ఆ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనలో తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈనేపథ్యంలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు. విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి పి.ప్రకాష్ మాట్లాడుతూ సమాజాన్ని యువత పాలించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి ప్లాన్ నిధులను ఇతర పథకాలకు మళ్లించారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. దేశంలో మత సామరస్యం లేకుండా బిజెపి ప్రయత్నిస్తోందన్నారు. ఈనేపథ్యంలో బిఎస్‌పి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విజయనగరం అసెంబ్లీ అభ్యర్థి శివప్రసాద్, చీపురుపల్లి అభ్యర్థి సత్యనారాయణ, గజపతినగరం అభ్యర్థి శ్రీను, పార్వతిపురం అభ్యర్థి కె.వి రమణ, విజయనగరం టౌన్ ప్రెసిడెంట్ పైడిరాజు పాల్గొన్నారు.

విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి విజయభాస్కర్

ప్రభుత్వ విద్యాసంస్థల్లో వందశాతం విద్యార్థులు చేరాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రైవేటు విద్యా సంస్థలలో 25శాతం కోటా, కెజిబివిల్లో 100 శాతం సీట్లు భర్తీ జరిగేవిధంగా చూడాలని విద్యాశాఖ ఆర్‌జెడి బి.విజయభాస్కర్ ఆదేశించారు. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒ ప్రేమ్‌కుమార్‌తో పాటు ఎడిలు, డిప్యూటీ డిఇఒ, ఎఎస్‌ఒలు, సెక్టోరియల్ అధికారులతో సమావేశమయ్యారు. విద్యా హక్కుచట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాలల్లో 25శాతం సీట్లు ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల ప్రవేశస్థితిపై సమీక్షించారు. ప్రవేశానికి అంగీకారం లేని తల్లిదండ్రుల వద్ద నుండి డిక్లరేషన్‌లు తీసుకోవాలని తెలిపారు. విద్యాకానుకకు సంబంధించి మండల స్టాక్ పాయింట్‌లలో తీసుకోవలసిన జాగ్రత్తలు, 2 రకాల మండల టీములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వందశాతం ప్రవేశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. కోర్టుకేసుల విషయంలో సంబందిత జిల్లా విద్యాశాఖ సిబ్బంది వెంట వెంటనే హాజరై సత్వర పరిష్కారం దిశగా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

13న లోకల్ హాలిడే

పార్వతీపురం : సాధారణ ఎన్నికల సందర్భంగా ఈ నెల 13న స్థానిక సెలవును (లోకల్ హాలిడే) ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కు వినియోగించుకునేందుకు జీతంతో కూడిన సెలవును జిల్లాలో ప్రకటించారు. నెగోషియాబుల్ ఇన్స్ట్రుమెంటేషన్ చట్టం కింద కూడా ఇది వర్తిస్తుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. అందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పోలింగ్‌కు 48 గంటల ముందు మద్యం దుకాణాలు బంద్

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

లోక్ సభ, శాసన సభలకు పోలింగ్ మే 13న జరుగుతున్న దృష్ట్యా పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి మద్యం దుకాణాలు మూసివేయాలనికలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలింగ్ కు 48 గంటల ముందు అనగా 11న సాయంత్రం 7 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించడం జరిగిందన్నారు. ఈ మేరకు మద్యం దుకాణాలను మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. వచ్చే జూన్ 4న కౌంటింగ్ సందర్భంగా కూడా దుకాణాలను జూన్ 3 సాయంత్రం నుండి 4వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మూసి ఉంచాలని ఆదేశించారు.

విజయనగరం కోట : ఈనెల 13న ఎన్నికల పోలింగ్ దృష్ట్యా 48 గంటల ముందు నుంచి మద్యం దుకాణాలను మూసివేయాలని జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ సాయంత్రం 7గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 7గంటల వరకు మద్యం విక్రయాలపై నిషేధం విధించినందున దుకాణాలను మూసి ఉంచాలని తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ సందర్భంగా కూడా దుకాణాలను మూసి ఉంచాలని ఆదేశించారు.

ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - సాలూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి సి.విష్ణు చరణ్ బుధవారం పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బందికి మంచినీరు, అల్పాహారం, భోజనం, పంపిణీ కౌంటర్లు పక్కాగా ఉండాలని చెప్పారు. ఎటువంటి సందేహాలకు తావులేకుండా బోర్డులను ఏర్పాటు చేయాలని, ఎవరు ఎక్కడ సామగ్రి పొందాలో వివరంగా ఉండాలని ఆయన అన్నారు. పోలింగ్‌కు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలించారు. హోమ్ ఓటింగ్ బ్యాలెట్లను సీల్ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి పంపిణీపై అధికారులకు సూచనలు ఇస్తున్న ఆర్‌ఒ